

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
గురువారం 7 ఆగస్టు 2025 పేజీలు : 10



## శ్రీ భక్త మార్కండేయ పల్లకిసేవ మహొత్సవనికి ఆహ్వానం

నారాయణపేట పద్మశాలి కుల భాంధవులకు మరియు పట్టణ ప్రజలకు శ్రీ భక్త మార్కండేయ స్వామి పల్లకి సేవ మహొత్సవానికి ఆహ్వానిస్తూ,స్వామి వారి పూజ కార్యక్రమలో పాల్గొనాలని కోరారు.ప్రతి ఏటా జరిగే విధంగానే ఈ ఏడాది కూడా స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దేవాలయ కమిటీ నిర్ణయించింది.కొన్ని తరాలుగా జరుగుతున్న ఉత్సవాల్లో పద్మశాలి కుల భాంధవులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి పాల్గొనాలని,స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి



నాగర్ కర్నూల్ జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్,ఎరువుల నిల్వలను పరిశీలించి ఎరువు నిలువలను,గోదాములో ఉన్న యూరియా నిలువలను పరిశీలించి యూరియా నిలువలు,డి. ఎ.పి నిలువలు ఆన్లైన్లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలోమౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలి

కలెక్టర్ విజయేందిర బోయి

నవాబ్ పేట మండలం యెన్మన్ గండ్ల గ్రామంలో అంగన్ వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసిన కలెక్టర్



ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తరగతి గదుల్లో ఫ్యాన్ లు, లైట్ ల ఏర్పాటు, బాలురకు టాయిలెట్ నిర్మాణం,రిపేర్ లకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం నవాబ్ పేట మండలం యెన్మన్ గండ్ల గ్రామంలో అంగన్ వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. తొలుత అంగన్ వాడి కేంద్రం ను తనిఖీ చేశారు. అంగన్ వాడి కేంద్రం లో ఎంత మంది పిల్లలు ఉన్నారు. ఎంత మంది వచ్చారు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 29 మంది పిల్లలకు గాను 19 మంది పిల్లలు హాజరు అయ్యారని సి.డి.పి.ఓ వివరించారు. ఆహారం మెనూ అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ చేశారు. కేంద్రంలో ముందుగా పిల్లల వివరాలు అడిగింది ఎంతమంది ఉన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలోమౌలిక వసతుల కల్పన కు ప్రతిపాదనలు పంపాలి

: కలెక్టర్ విజయేందిర బోయి
??నవాబ్ పేట మండలం యెన్మన్ గండ్ల గ్రామంలో అంగన్ వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తరగతి గదుల్లో ప్యాన్ లు, లైట్ ల ఏర్పాటు, బాలురకు టాయిలెట్ నిర్మాణం,రిపేర్ లకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం నవాబ్ పేట మండలం యెన్మన్ గండ్ల గ్రామంలో అంగన్ వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. తొలుత అంగన్ వాడి కేంద్రం ను తనిఖీ చేశారు. అంగన్ వాడి కేంద్రం లో ఎంత మంది పిల్లలు ఉన్నారు. ఎంత మంది వచ్చారు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 29 మంది పిల్లలకు గాను 19 మంది పిల్లలు హాజరు అయ్యారని సి.డి.పి.ఓ వివరించారు. ఆహారం మెనూ అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ చేశారు. కేంద్రంలో ముందుగా పిల్లల వివరాలు అడిగింది ఎంతమంది ఉన్నారు, రోజు ఎంతమంది వస్తారు మొత్తం 29 మంది ఉన్నారు కానీ ఈరోజు 19 మంది వచ్చారు అని చెప్పారు, అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం ఎగ్ బిర్యాని ,పప్పు అందించారు, పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు. అంగన్ వాడి లో ప్యాన్ కు రెగ్యులేటర్,టాయిలెట్ రిపేర్ చేసి రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతలో అందించాలని సూచించారు. ఇప్పటినుంచి అలా చేయకండి కర్రీ మంచిగా వేయండి అని చెప్పింది. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు నేర్పించాలని సూచించారు. పాఠశాల చెత్త నెలకొనడంతో ఎం.పి.డి.ఓ పంచాయతీ సెక్రెటరీ, ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల లో, లైబ్రరీని పరిశీలించారు. లైబ్రరీలో స్విచ్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. లైబ్రరీని విద్యార్థులు వినియోగించు కొనేలా చూడాలని ఆదేశించారు. అధికారులు స్టడీ అవర్ లో విద్యార్థులచే చదివించాలని అన్నారు. పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ కు తవ్విన గుంట గమనించి పూడ్చి వేయాలని ఆదేశించారు. మూడవ తరగతి లో ప్రవేశించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అందరితో ఇంగ్లీష్ అక్షర మాల చదివించి, గుణింతాలు, కూడికలు గురించి విద్యార్థులను ఆరా తీశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం జంతుశాస్త్ర ప్రయోగశాలల ను కలెక్టర్ పరిశీలించారు. ఇంటర్ మీడియట్ రెండవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఎలా చదువుకుంటున్నారు ? ఇంటర్ తర్వాత ఏమి చేస్తారు?చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. జూనియర్ కళాశాలలో టాయిలెట్ లు సరిపడా ఉన్నాయా అని ప్రిన్సిపాల్ ను అడిగారు. విద్యార్థినులకు తప్ప విద్యార్థులకు, లెక్చరర్లకు టాయిలెట్ లు లేవని చెప్పడంతో కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కళాశాలలో కావలసిన సదుపాయాలు, ప్యాన్ లు, లైట్, విద్యుత్, టాయిలెట్ నిర్మాణం కు, కంప్యూటర్ లకు డెస్క్ టేబుల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎం.పి.డి.ఓ జయరాం నాయక్, ఎం.పి. ఓ నసీర్ అహ్మద్, డి.టి.సువర్ణ, ఆర్. ఐ.గాయత్రి, ఏ.పి. ఓ జ్యోతి తదితరులు ఉన్నారు.

## నలకదొడ్డి. దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది

**కర్నూలు :** నలకదొడ్డి దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఆగస్టు 14 వరకు ఇవ్వడం జరిగింది రైతు సోదరులు పంటల బీమా ఇన్సూరెన్స్ చేసుకోవాల్సింది గా తెలియజేయడమైనది అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో సాగుచేసిన పంటలను ప్రతి రైతు తప్పనిసరి పంట నమోదు చేసుకోవాలి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉన్నది కావున అందరూ రైతులు కావలసినవారు ఉపయోగించవలసిందిగా కోరడమైనది అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు పత్తి కంది ఆముదం వేరుశనగ జొన్న సజ్జ రాగి కుర్ర ఉల్లి టమాట మొదలగు పంటలను సాగు చేయడం జరిగినది పత్తి పంట పొలాల లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పత్తి పంటలో గులాబీ రంగు పురుగు మరియు పచ్చ దోమ తెల్ల దోమ మొదలగు రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నందున రైతులు ఎకరానికి పసుపు నీలిరంగు బట్టలను అజయ్ 20 నుంచి 30 అమర్చుకోవాలి దీనివలన పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చును లేదా పత్తి పంటలో ఎకరంనకు 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలను అమర్చుకోవాలిపత్తి పంటలో పచ్చ దోమ రెక్కలతో పిల్ల దోమ రెక్కలు లేకుండా ఆకుపచ్చ రంగులో ఉంటాయి పెద్ద దోమ ముందు రెక్కలు నల్లటి మచ్చగా ఉంటుంది పెద్ద దోమలు అడ్డంగా నడుస్తూ ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పిలుస్తూ ఉంటున్నాయి ఇవి ఆశించిన మొక్కల ఆకులు చివర పసుపు పచ్చగా మారి క్రమేపి ఎర్రగబడి చివరకు ఆకులు ముడుచుకుపోతాయని చెప్పడం జరిగింది

## రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్తున్నారా లేక ప్రభుత్వం తరపున ఇస్తున్నారా?

**రంగారెడ్డి :** దమ్ము ధైర్యం ఉంటే ప్రోటోకాల్ పాటిస్తూ కార్యక్రమాలు చేయాలని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ ఉల్లంఘించిన విషయంలో మంత్రి శ్రీధర్ బాబుపై సబితా ఇంద్రారెడ్డి సీరియస్ అయ్యారు. కేవలం స్థానిక సంస్థలు వస్తున్నాయని వాళ్లిచ్చే 1700 రేషన్ కార్డులకు ఇంత డబ్బా కొట్టుకుంటున్నారు. ప్రజాపాలన అంటే పోలీసులను పెట్టుకొని కార్యక్రమాలు చేయడమా అని ప్రశ్నించారు.

# 80 ఫేక్ సరోగసిలు.. నమ్రత కథ చాలా ఉంది

**హైదరాబాద్ :** సంతాన సాఫల్యం ముసుగులో అడ్డగోలు సంపాదనకు తెగించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కథ క్లయి మాక్స్‌కు చేరినట్టే ఉంది. గత వారంలో అరెస్టయిన డాక్టర్ నమ్రత కస్టడీ ముగియడంతో కోర్టులో ప్రవేశపెట్టారు పోలీసులు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలా ఉంటే? నాలుగురోజుల కస్టడీలో సృష్టి గ్యాంగ్‌నుంచి కీలక సమాచారాన్ని రాబట్టారు పోలీసులు..డాక్టర్ నమ్రత, విశాఖ సృష్టి కేంద్రం మేనేజర్ కళ్యాణి, ఏజెంట్‌గా వ్యవహరించిన మరో నిందితురాలు సంతోషి ముగ్గురినీ నార్త్‌జోన్ కార్యాలయంలో ఒకేచోట ఉంచి ప్రశ్నించారు. మొదట్లో అంత ఈజీగా నోరు మెదపలేదు. కీలక నిందితురాలు డాక్టర్ నమ్రతకు గతంలో జైలుకు వెళ్లి వచ్చిన అనుభవం ఉంది గనుక.. పోలీసుల దగ్గర తెలివితేట లు ప్రదర్శించినట్టు తెలుస్తోంది. కానీ.. పోలీసులు తాము సేకరించిన ఆధారాల్ని చూపించి, తమదైన స్టయిల్‌లో ఇంటరాగేట్ చేయడంతో చేసిందంతా కక్కేశారు నిందితులు.. దాదాపు 80 ఫేక్ సరోగసీ కేసులు చేసినట్టు.. ఒక్కొక్కరి దగ్గర 20 నుంచి 30 లక్షలు దండుకున్నట్టు ఒప్పుకున్నారు డాక్టర్ నమ్రత. ఈ దందాలో తమకు సహకరించిన అనస్థీషియా




డాక్టర్ సదానందమ్‌కు భారీ నజరానా ఇచ్చినట్టు, సబ్ ఏజెంట్లకు కమిషన్ ఇచ్చినట్టు కూడా కస్టడీలో అంగీకరించారామె. అసోమ్, బిహార్, ముంబై, రాజస్థాన్ నుంచి పసికందుల్ని కొనుగోలు చేసి చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డారట. ఇంతా చేసి.. విశాఖలో నమోదైన కేసులో హైదరాబాద్‌లో ఏంటి హడావిడి అంటూ కొత్త వాదన తీసుకొచ్చారు డాక్టర్ నమ్రత.సంతానలేమితో బాధపడుతూ ఎంఈ కోసం వచ్చినవారిని మాయమాటలతో సరోగసీకి ఒప్పించి లక్షల్లో డబ్బు దండుకోవడం సృష్టి మేజిక్‌లో ఫస్ట్ స్టెప్. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు పెట్టి, ఏజెంట్ల సహకారంతో పేద మహిళల్ని ఉచ్చులోకి దింపడం సెకండ్ స్టెప్. విశాఖ, విజయవాడకు తరలించి వారికి పుట్టిన చిన్నారులను సరోగసీ పేరుతో వేరే దంపతులకు కట్టబెట్టడం.. ఇది మూడో స్టెప్. మారిచ్చిన బిడ్డ తమ బిడ్డ కాదని ఎవరైనా ఎదురు తిరిగితే బెదిరించి భయపెట్టడం ఏజెంట్ కళ్యాణి డ్యూటీ అట.అటు.. సృష్టి మాయతో దగాపడ్డ మిగతా దంపతులు కూడా క్యూ కడుతున్నారు. ట్రీట్‌మెంట్ హిస్టరీ, రిపోర్టులు, నగదు బదిలీ వివరాలతో కంప్లయింట్స్ ఇస్తున్నారు. సాక్షుల సంఖ్య పెరగడంతో, కొత్తగా లభించిన ఆధారాల ద్వారా దర్యాప్తు మరింత లోతుగా జరిగి సృష్టి డొంక ఇంకా కదిలే అవకాశముంది. ఇప్పటిదాకా సృష్టి కేసుకు సంబంధించి 12 మంది అరెస్టయ్యారు. 6 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సూత్రధారి, ప్రధాన పాత్రధారి డా. నమ్రత చంచల్‌గూడ జైల్లో ఉన్నారు. కస్టడీలో ఉన్న మిగతా నిందితులు కళ్యాణి, ధనశ్రీ సంతోషి విచారణ ముగుస్తుంది. మొత్తానికి అమూల్యమైన మాతృత్వంతో చెలగాటం ఆడిన సృష్టికర్తలకు సినిమా కనిపిస్తోందిప్పుడు.–

# ఆచార్య,ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

జయంతి సందర్భంగా కొప్పునూర్ గ్రామ లో ప్రాథమిక పాఠశాల,లో ఘనంగా,నివాళులర్పించిన,ప్రధానోపాధ్యాయుడు,అనుకలి శివరాముడు



**చిన్నంబావి మండలం, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండలం, కొప్పునూరు గ్రామంలో ఈరోజు తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ప్రాథమిక. పాఠశాలలో,ఘనంగా,ఆయన చిత్రపటానికి,పూల మాల వేసి.నివాళులర్పించారు. ఈసందర్భంగా, ప్రధానోపాధ్యాయుడు, అనుకలి శివ రాముడు మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించుకుంటూ, తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని ధారపోశారని ఆయన సేవలను కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ వారి స్ఫూర్తిని,విద్యార్థులు.అనుసరించాలని అన్నారు ప్రాథమిక పాఠశాల, ఉపాధ్యాయులు జి. మధు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసి దశానిర్దేశాన్ని చూపిన మేధావి అని అలాంటి మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు.అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై జయంతి వేడుకలను మరింత ఘనత పెంచారు. చివరిగా, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు

# గోపాల్పేట, ఎదుల తహసీల్దార్ కార్యాలయాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**గోపాల్ పేట, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ గోపాల్‌పేట, ఎదుల మండలాల తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి ఫైళ్లను, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. తిరస్కరించిన దరఖాస్తులను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రికార్డు రూమ్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్ రికార్డుల నిర్వహణ, భద్రపరచడం సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్‌కి సూచించారు. ముందు గోపాల్‌పేట పర్యటన అనంతరం ఎదుల తహసీల్దార్ కార్యాలయానికి తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోపాల్ పేట తహశీల్దార్ పాండు నాయక్, ఎదుల తహసీల్దార్ మల్లికార్జున్, డి.టి తిలక్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ పల్లకిసేవ మహోత్సవనికి ఆహ్వానం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు06:నారాయణపేట పద్మశాలి కుల భాంధవులకు మరియు పట్టణ ప్రజలకు శ్రీ భక్త మార్కండేయ స్వామి పల్లకి సేవ మహోత్సవానికి ఆహ్వానిస్తూ,స్వామి వారి పూజ కార్యక్రమలో పాల్గొనాలని కోరారు.ప్రతి ఏటా జరిగే విధంగానే ఈ ఏడాది కూడా స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దేవాలయ కమిటీ నిర్ణయించింది.కొన్ని తరాలుగా జరుగుతున్న ఉత్సవాల్లో పద్మశాలి కుల భాంధవులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి పాల్గొనాలని,స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సుభాష్ రోడ్ లో గల మార్కండేయ ఆలయం లో నిర్వహించే పల్లకి సేవ కార్యక్రమం తో పాటు స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగా తేదీ 8 శుక్రవారం రోజు రాత్రి గం.9:30 ని.లకు భజన కార్యక్రమం తో మొదలు పెట్టి అదే రోజు రాత్రి జాగరణ కార్యక్రమం జరుపబడును.తేదీ 9 శనివారం నాడు ఉదయం 9 గంటలకు హెూమం మరియు హెూమం అనంతరం యజ్ఞోపవితారిని(జంజం ధారణ)సాయంత్రం 4 గంటలకు స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు దేవాలయం నుండి బయలుదేరి చౌక్ బజార్ మీదుగా శ్రీ అనంతశయన దేవాలయం వరకు వెళ్లి దర్శనం గావించి తదుపరి అదే దారి గుండా మార్కండేయ దేవాలయం చేరుకుని మహా మంగళ హారతి తో కార్యక్రమం ముగుస్తుంది. కావున భక్తులు మరియు హిందూ బంధువులు,కుల భాంధవులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలి కోరుతున్నాం.కార్యక్రమ దృష్ట్యా విజయమంతంగుటకు ప్రతి సభ్యుడు తమ వార్షిక చందాను సహాయ సహకారాలకు అందించాలని సూచించారు.ముఖ్య గమనిక పత్రిక మరియు మీడియా ప్రతినిధులకు మా విన్నపం, దేవాలయ కార్యక్రమాలు ప్రచురించి తమ వంతు కృషి గా దేవాలయ అభివృద్ధికి తమరి సేవలు అందిస్తారని తెలిపారు.ఆహ్వానించు వారు కమిటీ సభ్యులు,అధ్యక్షులు డా.క్యాతన్ రఘునాథ్, ప్రధాన కార్యదర్శి క్యాతన్ తిలక్,ఉపాధ్యక్షులు సంబరి శ్రీను,తాటి కృష్ణ,కార్యవర్గ సభ్యులు నీలి శ్రీనివాస్,కర్లీ రాజశేఖర్.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించినా హౌసింగ్ ఏ ఇ శ్రీనివాస్.



**పెబ్బేరు ఆగస్టు 06 ప్రజా జ్యోతి:** తోమాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను బుధవారం హౌసింగ్ ఏఇ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో లబ్దిదరులను కలిసి ఇంటిని పరిశీలించి, ఇండ్ల కొలతలు, వాటిని త్వరగా బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తిచేసుకొని తెలంగాణ ప్రభుత్వం కింద వచ్చే మెదటి విడత రూపాయలను జమ చేసుకొని ఇంటిని త్వరగా పూర్తిచేసుకోవాలని లబ్దిదారులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా 108 అంబులెన్స్ ను తనిఖీ

ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్,జోగులాంబ గద్వాల జిల్లా ఎగ్జిక్యూటివ్ రత్నమయ్య

108 కి కాల్ వచ్చిన వెంటనే స్పందించి ప్రజలకు సేవలను అందించాలి




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 06:** అకస్మాత్తుగా 108 అంబులెన్స్ ను తనిఖీ జీవీకే ఈ.ఎం.ఆర్.ఐ 108 ఇటిక్యాల అంబులెన్స్ లను ఉమ్మడి ప్రోగ్రాం మేనేజర్ రవి కుమార్,జోగులాంబ గద్వాల జిల్లా ఎగ్జిక్యూటివ్ రత్నమయ్య అకస్మాత్తుగా బుధవారం తనిఖీ చేశారు. అనంతరం అంబులెన్స్ లోని వివిధ పరికరాలను వాటి పని తీరును మందులను పరిశీలించారు. అనంతరం రత్నమయ్య మాట్లాడుతూ,108 కి కాల్ వచ్చిన వెంటనే సిబ్బంది ప్రజలకు సేవలను అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.ఏం.టీ.మహేష్,పైలట్ ప్రభు పాల్గొన్నారు.

## కోర్టు భవనాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి..



**దేవరకద్ర ఆగస్టు 6 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న తాత్కాలికంగా పాత ఎంపీడీవో కార్యాలయంలో కోర్టు భవనాన్ని ఏర్పాటు చేయనున్నారు. దానిని బుధవారము జిల్లా జడ్జి పాపిరెడ్డి కోర్టు భవనాన్ని పరిశీలించారు. అన్ని సదుపాయాలు కల్పించాలని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని ఆయన అధికారులకు ఆదేశించారు. త్వరలోనే దేవరకద్రలో కోర్టు ప్రారంభం జరుగుతుందని ఆయన చెప్పారు. జడ్జి వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, గోవర్ధన్ రెడ్డి న్యాయవాదులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు

తాసిల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 6:** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో తాండూర్ మహబూబ్ నగర్ వెళ్లే జాతీయ ప్రధాన రహదారిపై బుధవారం నాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ఒక్క మాట కూడా నెరవేర్చడం లేదని నాణ్యమైన చెరువులను అమ్మడం లేదని 24 గంటలు కరెంటు ఇస్తామని మాట తప్పిందని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్ణాకర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా రైతులను ప్రజలను మోసం చేస్తుందని అన్నారు ముఖ్యంగా రైతులకు ఎరువుల విషయంలో చాలా మోసం చేస్తుందని నాణ్యమైన విత్తనాల నమ్మకుండా క్వాలిటీ లేని విత్తనాల అమ్మి రైతులను ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో రైతులకు ప్రజలకు 24 గంటలు కరెంటు ఇస్తామని అది కూడా సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. కరెంటు ఎప్పుడు వస్తుంది తెలవదు ఎప్పుడు పోతుందో తెలవదని అన్నారు.ఇట్టి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి హామీలను ఇవ్వకుండా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని వారు అన్నారు అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలరాజు మాజీ వైస్ ఎంపీపీ కొండ లక్ష్మయ్య మాజీ జెడ్పిటిసి నరేందర్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జంబలయ్య మాజీ ఎంపిటిసి చెన్నయ్య నాయకులు అన్వర్ నాగన్న శ్రీనివాసులు బసిరెడ్డి తేజ కాలే యాదయ్య రాజు గోపాల్ శ్రీనివాసులు వెంకటయ్య భీమయ్య మల్కయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించాలి

:బి.ఎం.సంతోష్



**గద్వాల ఆగస్టు 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో మండలం వారీగా తహసీల్దార్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి,ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న మండలాల తహసీల్దార్లను, జాప్యానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు.భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, ఆన్‌లైన్‌లో నమోదు చేసినవన్నీ తక్షణమే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. సక్సేషన్, పెండింగ్ మ్యుటేషన్, పిఓపి, డి. ఎస్. లాంటి అన్ని పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుని, పూర్తి స్థాయిలో పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల తిరస్కరణను స్పష్టమైన కారణాలతో రికార్డు చేయాలని అన్నారు.అసైన్‌మెంట్ భూముల సమస్యలను పూర్తిగా పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి, నివేదికను సమర్పించాలని అన్నారు. వచ్చేవారం చేపట్టిన చర్యలపై తిరిగి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. మీసేవ ద్వారా 2024 సంవత్సరం వరకు దరఖాస్తు చేసిన వివిధ సర్టిఫికెట్లు పెండింగ్‌లో ఉంచకుండా ఒక వారం లోపల పరిష్కరించాలని అన్నారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల దరఖాస్తులలో చాలా వరకు పరిష్కరించగా,మిగిలినవి కూడా తక్షణమే పూర్తి చేసి,కొత్త రేషన్ కార్డుల మంజూరు, సభ్యుల చేర్పులు,తొలగింపులు వంటి అంశాలను త్వరితగతిన పరిశీలించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ, ఆర్.డి.ఓ. అలివేలు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ రామ్ చందర్,తహశీల్దార్లు,పాల్గొన్నారు.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పుల్లమాలతో ఘనంగా నివాళ్ళు

భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి



**దామరగిద్ద ఆగస్టు 6( ప్రజా జ్యోతి):** దామరగిద్ద మండల పరిధిలోని మద్దెలబీడ్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త దివంగత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాఠశాల ఉపాధ్యాయులు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమం ఫౌండేషన్ సభ్యులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.


## ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా పాటించండి..

జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**దేవరకద్ర ఆగస్టు 6 ప్రజా జ్యోతి** ఎన్నికల నియమావళిని అధికారులు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కింది స్థాయి అధికారులతో ఫామ్ నెంబర్ 6 7 8 సంబంధించి పూర్తిచేయాలని ఆయన సూచించారు. అలాగే పోలింగ్ స్టేషన్లు కూడా సందర్శించాలని ఆయన కోరారు. ఓటరు జాబితాలో పేర్లు తప్పు ఒప్పు ఉంటే వెంటనే సరి చేసుకోవాలని అలాగే కొత్త ఓటర్ కోసం జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల సిబ్బంది వారు రెవెన్యూ సిబ్బంది వారు పాల్గొన్నారు.

## మక్కా యాత్రికులకు సన్మానించిన మాజీ కౌన్సిలర్



**కల్వకుర్తి, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణం నుంచి పవిత్ర మక్కా యాత్రకు వెళ్తున్న వారిని బుధవారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజియా మక్బూల్ తన నివాసంలో భోజన ఆతిథ్యం ఇచ్చి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మక్కాలో కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలని మక్కా యాత్రికులను కోరినట్లు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజియా మక్బూల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చంద్రకాంత్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు పప్పు,ఇంతియాజ్ ఖాన్, సలీం,నిరంజన్ పాషా, మహమూద్,ఖాజ,జమీర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 06ప్రజా జ్యోతి** ఆగస్టు 10న రాష్ట్ర రాజధాని రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయ తమటం వెంకటస్వామి గౌడ్ ,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ లు గోడ పత్రికను విడుదల చేసి,ఆహ్వాన పత్రికలను అందచేసారు.బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న జయంతి ఉత్సవాలలో జిల్లాలోని గౌడ కులస్తులందరూ పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించలన్నారు. కార్యక్రమంలో రమణ గౌడ్ రమేష్ గౌడ్, నోముల సురేష్ గౌడ్, కాట గౌని హరీష్ గౌడ్, సుర గౌని వెంకటస్వామి గౌడ్, నిర్మల గౌడ్, రామన్ గౌడ్,జై గౌడ్ ఉద్యమం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పిల్లలను గుర్తించి ఆధార్ నమోదుకై కృషి చేద్దాం





:సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్.

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు06:**జాతీయ న్యాయ సేవల అథారిటీ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ, హైదరాబాద్ జులై 1న జారీ చేసిన ఆదేశాల ప్రకారం నారాయపేట జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు ఆదేశంషారం లీగల్ సర్వీసెస్ సంస్థ శ్రీమతి వింధ్య నాయక్ అధ్యక్షతన జులై 7న జిల్లా సాథి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.గురువారం కోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీటింగ్ లో జిల్లా సాథి కమిటీ మెంబెర్స్ తో న్యాయమూర్తి మాట్లాడుతూ నారాయపేట జిల్లాలో ఉన్న నిరుపేద పిల్లలను గుర్తించి వారికి మద్దతు ఇవ్వడం ద్వారా ఆధార్ నమోదు,న్యాయ సహాయం మరియు సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయడం ద్వారా ఏ బిడ్డకూ చట్టపరమైన గుర్తింపు లేదా హక్కులు మరియు ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ అండ్ హెూలిస్టిక్ ఇంక్లూజన్" అనే ప్రచారాన్ని జిల్లా సాథి కమిటీ మెంబెర్స్ కి సీనియర్ సివిల్ మరియు లీగల్ సర్వీసెస్ సంస్థ శ్రీమతి వింధ్య నాయక్ జడ్జి గారు తెలియజేయడం జరిగింది.దానిలో భాగంగా కమిటీ ఉన్న మెంబెర్స్ కి వారి పని పాత్ర ఫ్రేమ్ వర్క్, అనాథ పిల్లల జనన నమోదులను సేకరించడానికి జిల్లా సాథి యూనిట్ తగిన ప్రభుత్వ సంస్థలు అధికారులు మునిసిపల్ కార్పొరేషన్ పంచాయత్ రాజ్ సంస్థలు ఆసుపత్రులు పాఠశాల విద్యాసంస్థలు అనాథ శరణాలయాలు శిశు సంరక్షణ సంస్థలు మొదలైన వాటికి అభ్యర్థన చేసి నిరుపేద పిల్లలను గుర్తించి ఆధార్ నమోదుకై కృషి చేద్దాం అన్నారు. జిల్లా సాథి యూనిట్ ప్రచారం సకాలంలో అమలు చేయబడేలా మరియు తదనుగుణంగా నివేదించబడేలా చూసుకోవాలి ఆదేశించారు. తదుపరి నారాయణపేట జిల్లా సాథి యూనిట్ ప్రచారాన్ని విస్తృతం చేయడానికి తగిన పద్ధతులను ఉపయోగించడం ద్వారా ప్రింట్ ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియాలో సాథి ప్రచారాన్ని చేపట్టాలి. ప్రచార ప్రచారం కోసం జిల్లా సాథి యూనిట్, జిల్లా తాలూకా జాగృతి యూనిట్‌తో సహకరించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సంస్థ శ్రీమతి వింధ్య నాయక్ జిల్లా బాలల సంరక్షణ నుంచి శ్రీ తిరుపతయ్య, ఆధార్ మౌలిక సదుపాయాలు మరియు నమోదు శ్రీ అమరేంద్ర కృష్ణ,జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య సంస్థ నుంచి శ్రీమతి శైలజ, జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి అధికారి నుంచి జయ, అనాథాశ్రమాలు లేదా పిల్లల సంరక్షణ సంస్థల ప్రతినిధులు శివలీల, శ్వేత,సీనియర్ అడ్వొకేట్ రఘువీర్, నారాయణ, పారాలీగల్ వాలంటీర్లు జ్యోతి, ఇందిరమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

# జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి





-కృత్రిమ కొరతలు సృష్టిస్తే కఠిన చర్యలు

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 06 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్,ఎరువుల నిల్వలను పరిశీలించి ఎరువు నిలువలను,గోదాములో ఉన్న యూరియా నిలువలను పరిశీలించి యూరియా నిలువలు,డి. ఎ.పి నిలువలు ఆన్లైన్లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు.ప్రతి ఎరువుల దుకాణం షాపు ముందు ఎరువుల నిల్వ,ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా,ఇతర ఎరువులు ఉన్నాయని,ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరతలు సృష్టిస్తే చర్యలు ఉంటాయన్నారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఎరువుల దుకాణాలను ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేసి,ధరలను పర్యవేక్షించాలని ధికారులకు సూచించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని ఎరువుల దుకాణాల బయట నిలువను,ధరల సూచికలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆనంతరం అక్కడికి వచ్చిన స్థానిక రైతులను పలుకరించి, ఎరువులు సరిపడా అందుతున్నాయా అని అడగడంతో ఎరువుల పంపిణీ సంతృప్తికరంగా ఉందని,అవసరాలకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సంతృప్తిని వ్యక్తపరుస్తూ కలెక్టర్కు తెలిపారు.అన్ని ప్రాంతాలలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్న ఫలితంగా ఎక్కడ కూడా కొరత ఏర్పడలేదని, రైతులు కూడా ఒకేసారి కాకుండా తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను తీసుకువెళ్లాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,మండల అధికారులు ఉన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి




**దామరగిద్ద ఆగస్టు 6(ప్రజా జ్యోతి ):**ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోటోకు పూలమాల వేసి పళ్ళు సమర్పించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి సందర్భంగా ముందుగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన అన్యాయాలను ఎండగట్టి తనదైన శైలిలో పుస్తక రూపంలో తెలంగాణ ఉద్యమ పోరాటయోధుడు తెలంగాణ ఏర్పాటుకు ముందే పరమపదించడము తెలంగాణ రాష్ట్రానికి తీరంలోటు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందే చూడకుండానే దివంగతులైనందుకు చాలా బాధాకరం తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత్ తిప్పన్న కనకప్ప బాలరాజ్ స్టాఫ్ సెక్రటరీ శంభులింగం విజయలక్ష్మి రమాదేవి శిరీష అనురాధ సిద్దేశ్వరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## కల్వకుర్తి నూతన ఆర్డీఓగా ఎంపీ జనార్ధన్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 06( ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ గా పని చేస్తూ బుధవారం కల్వకుర్తి నూతన ఆర్డీఓగా ఎంపీ జనార్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నూతన ఆర్డీఓ పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపీ జనార్ధన్ రెడ్డి కు కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల తహసిల్దార్లు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.గతంలో కల్వకుర్తి ఆర్డీఓగా పనిచేసిన శ్రీనునాయక్ పదోన్నతిపై నారాయణపేట జిల్లాకు అదనపు కలెక్టర్ గా వెళ్లారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నూతన ఆర్డీఓ ఎంపీ జనార్ధన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలకు రెవెన్యూ పరమైన సమస్యలను సిబ్బంది సహకారంతో సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.అనంతరం ఆయన కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల తహశీల్దార్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల తెలంగాణ ఇంకా రాలే






ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య

జిల్లా కేంద్రంలో ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి వేడుకలు

-తిమ్మసనీపల్లిలో ఘనంగా వేడుకలు తెలంగాణ ఉద్యమకారులకు సన్మానాలు

-బీసీలకు లక్ష కోట్లు బడ్జెట్ కేటాయించాలి అప్పుడే జయశంకర్ ఆత్మకు శాంతి

తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్

**మహబూబ్ నగర్ బ్యూరో ( ప్రజా జ్యోతి) ఆగస్టు 6:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు తెలంగాణ ఇంకా రాలేదని ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కే బ్రహ్మయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని తిమ్మసానిపల్లి లోని తన నివాసంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి ఏర్పాటు చేశాక ఆయన సిద్ధాంతాలకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. జయశంకర్ ఆశయాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సగభాగం మాత్రమే అభివృద్ధి జరిగిందని విపరీతమైన హామీలు ఇచ్చారని ఆ రాకముందు ఒకలాగా వచ్చాక ఒకలాగా ప్రవర్తిస్తోందన్నారు. ప్రతి ఒక్కరం హక్కుల కోసం పోరాడదాం అన్నారు విద్య ఉపాధి విషయాలలో నిర్ణయాలు సరిగా లేవన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫలాలు ఎవరికి అందడం లేదన్నారు 33 జిల్లాలలో అన్ని పథకాలు అమలు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తమ సంఘం నాయకులతో కలిసి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. ప్రస్తుతం ఉన్న కొన్ని సంఘాలు రాజకీయాల వైపు ప్రయాణం చేస్తున్నాయని వెల్లడించారు. గ్రామాలను ప్రజాప్రతినిధులు దత్తత తీసుకోవాలన్నారు. అన్ని ఫలాలు అందరికీ అందాలన్నదే ప్రొఫెసర్ జయశంకర్ లక్ష్యం అన్నారు. బ్యాంకుల్లో ఎలాంటి షూరిటీలు లేకుండా లోన్స్ ఇవ్వాలని దానికి మీడియా సహకారం కావాలన్నారు కార్మికులకు న్యాయం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి అన్నారు. తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్. సాధించుకున్న తెలంగాణలో ఊహించిన తెలంగాణ ఏర్పడలేదని అది ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు విరుద్ధమని తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ అన్నారు. ఆచార్య జయశంకర్ తొలిదశ మలిదశ ఉద్యమాలలో విస్తృతంగా పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో గెలవనరుల దోపిడీ జరుగుతుందని తెలంగాణ రాక మునుపు కూడా ఇదే రకమైనటువంటి దోపిడీ జరిగిందన్నారు. తెలంగాణలో ఒక్క ఎకరా కూడా ఎండ కూడదన్నదే జయశంకర్ లక్ష్యం అని వెల్లడించారు. యువత ఉద్యోగాలు లేక జీవిస్తున్నారని తెలంగాణ యువత ఉద్యమంలో ముందున్నారని శ్రీకాంత్ ఆచారి పోలీస్ కృష్ణయ్య త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. వారి త్యాగాలు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతగానో ఉపయోగపడ్డావని అన్నారు. రాజకీయంగా ఒత్తిడి తెచ్చి రాజ్యాంగబద్ధంగా తెలంగాణ సాధించుకోవడంలో ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప పాత్ర పోషించారన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ తీసుకురావాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రోత్సాహకాలు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలన్నారు. బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని అప్పుడే జయశంకర్ ఆత్మకు శాంతి చేకూరుతుందన్నారు.

# కానుకుర్తి రిజయర్వర్ కోసం కట్ట ఎత్తు పెంపు భూ సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకున్న రైతులు

మొదట గ్రామ సభలు నిర్వహించి అభిప్రాయ సేకరణ చేయాలి

ఎకరాకు 40 లక్షలు నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒక ఉద్యోగ అవకాశం కల్పించాలి

అఖిలపక్ష నాయకులు గడిమున్కన్పల్లి కానుకుర్తి మల్రెడ్డిపల్లి గ్రామల రైతులు



**దామరగిద్ద ఆగస్టు 6( ప్రజా జ్యోతి):** దామరగిద్ద మండలంలోని మల్ రెడ్డి పల్లి చెరువు దగ్గర కానుకుర్తి రిజయర్వర్ కోసం కట్ట ఎత్తు పెంపు సాధ్య సాధ్యపలై భూ సర్వేకు వచ్చిన రెవెన్యూ అధికారులను పోలీసులను బుధవారం అఖిలపక్ష నాయకులతో కలిసి గడిమున్కన్పల్లి కాన్కుర్తి మల్రెడ్డిపల్లి గ్రామల రైతులు అడ్డుకున్నారు. అనంతరం అఖిలపక్ష నాయకులు ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ మొదట గ్రామ సభలు నిర్వహించి అభిప్రాయ సేకరణ తర్వాత ఎకరాకు 40 లక్షలు నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒక ఉద్యోగ అవకాశం కల్పించాలని అధికారులకు రైతులు డిమాండ్ చేశారు. రెవెన్యూ పోలీసులు అధికారులు చేసేదేమిలేక అక్కడి నుండి వెళ్ళిపోయారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ 2013 భూ చట్టం ప్రకారం ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్లో ఉన్న రేటు కంటే మూడు రెట్లు కలిపి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని చట్టంలో ఉందని దానిని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తెచ్చారని రైతులకు తెలిపారు. ప్రాజెక్టు కింద భూమి మొత్తం కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఒక ఎకరా పొలం ఇచ్చి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని చట్టంలో ఉందని రైతులకు తెలియజేశారు. ప్రభుత్వం రైతులను భయపెట్టించి భూములు లాక్కోవాలని చూస్తే రైతులు ఎవరు కూడా భయపడొద్దని రైతులకు సూచించారు. ఇట్టి కార్యక్రమం లో అఖిలపక్ష నాయకులు రైతు సంఘాల నాయకులు కానుకుర్తి గడి మున్కన్ పల్లి మల్రెడ్డి పల్లి రైతుల తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ లో గద్దర్ ద్వితీయ వర్ధంతి



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు06:**మద్దూరు మండల కేంద్రంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ రెండో వర్ధంతి సందర్భంగా పులే -అంబేడ్కర్ మద్దూరు మండలం అధ్యక్షులు దుబాయ్ కృష్ణ,మ్యాతరి కృష్ణ మాట్లాడుతూ ప్రజలారా,గద్దరన్న వారసులారా..ప్రజాయుద్ధ నౌక గద్దరన్న మన నుండి దూరమై రెండేళ్లు అవుతుంది.సమాజంలో బ్యాలెట్ ద్వారా కాదు బుల్లెట్ ద్వారా రాజ్యం అని నమ్మి, అప్పుడున్న నిరంకుశ, నియంత పాలనను వ్యతిరేకించి బడుగు బలహీన వర్గాల ఏకం చేసి ప్రజలకు కనీస అవసరాలను మరియు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలకు ప్రభుత్వం ద్వారా చేరవేసుటకు గద్దర్ అన్న కృషి మరువలేనిది.అలాగే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటూ సబండ వర్గాలను తన ఆటపాట మాటతో ఉత్రుతలూగించిన గొప్ప మేధావి గద్దర్ అన్న నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం ఆయనకు మనం ఇచ్చే నివాళి ఆయన కోరుకున్నటువంటి సమాజం కోసం అనునిత్యం బడుగు బలహీనవర్గాలను ఏకం చేసి బహుజన రాజ్యం నిర్మించడమే ఆయనకు అసలైన నివాళిని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు గోపాల్ గౌడ్, కృష్ణ నాయక్,నర్సింలు,రాళ్ల బాయ్ నారాయణ,రాములు, సామెల్, చిన్నయ్య, అనంతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూనిర్వాసితుల మహాపాద యాత్ర

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ కానుకుర్తి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**దామరగిద్ద ఆగస్టు 6(ప్రజా జ్యోతి ):**దామరగిద్ద మండల పరిధిలోని కానుకూర్తి గ్రామం నుంచి రామగిద్ద మండలం తహశీల్దార్ కార్యాలయం వరకు భూనిర్వాసితుల మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ కానుకుర్తి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహా పాదయాత్రలో రైతులు బిడ్డలు రాజకీయ నాయకులు ప్రజా సంఘాల నేతలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.


## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని ప్రారంభించిన మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మి



**జడ్చర్ల ఆగస్టు 06, ప్రజా జ్యోతి బీ** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో అమీనా బేగం కి ఇందిరమ్మ ఇల్లు మంజూరవ్వడంతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గు పోసి నూతన ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించిన జడ్చర్ల మాజీ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అమీనబేగం,జమీర్ ఇందిరమ్మ వార్డు ఇంచార్జి కోవూరు కృష్ణారావ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అజ్జు,ఫహద్ మరియు మున్సిపల్ వార్డు ఆఫీసర్ నందకిషోర్ తదితరులు పాల్గొనరు.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ





ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయాలని

బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆచారి

తహశీల్దార్ ఇబ్రాహీంకు బిజెపి పార్టీ తరపున వినతి

**కల్వకుర్తి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 6 గ్యారంటీ లను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఆచారి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఇబ్రహీంకు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. ముందుగా బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో స్థానిక పాలమూరు చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో ర్యాలీ గా బయలుదేరారు అనంతరం రఘుపతి పేట చౌరస్తా శివాజీ చౌక్ లో ఏర్పాటు చేసిన సభలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆచారి మాట్లాడుతూ అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అదికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన హామీలు రైతులకు రైతు బంధు 15 వేలు, వృద్ధులకు 4 వేల పెన్షన్, వికలాంగుల కు 6 పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని, ఈనెల 15 తేదీ లోపు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాక పోతే ఈనెల 30 తేదీన చలో కొండారెడ్డి పల్లికి వృద్ధులు, వికలాంగులు, వితంతువులతో నియోజకవర్గం ముఖ ద్వారం కడ్తల్ నుంచి ముఖ్య మంత్రి సోంత ఊరు కొండారెడ్డి పల్లికి ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. ఆనతరం ర్యాలీ గా తరలి వెళ్ళి తహశీల్దార్ ఇబ్రాహీంకు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ బిజెపి నాయకులు బండేల రామచంద్రారెడ్డి, కండె హరిప్రసాద్, రాంభూపాల్ రెడ్డి, దుర్గాప్రసాద్, రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, శ్యామ్ , గంగాధర్, వివేకానంద, నరేష్ గౌడ్ , సురేందర్ గౌడ్, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిశుభ్రం తోనే విద్యార్థుల ఆరోగ్యం

ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ పాటించాలి

వంటగది నిరంతరం శుభ్ర పరచాలి.

వేడిగా ఉన్న పదార్థాలనే విద్యార్థులకు వడ్డించాలి

విద్యార్థినిల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 6 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పరిసరాల పరిశుభ్రం తోనే విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉంటుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో గతంలో అస్వస్థకు గురైన విద్యార్థుల ఆరోగ్య వివరాలను ఆకస్మిక తన ఖీ లో భాగంగాకలెక్టర్ ఆరా తీశారు. గురుకుల పాఠశాలలో ప్రస్తుతం మెస్ కమిటీతో భోజనం ఎలా ఉందిన అడిగి తెలుసుకున్నారు. బియ్యాన్ని పరిశీలించి, బియ్యం స్టాక్ రిజిస్టర్‌ను చెక్ చేశారు. వండే బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని వంట ఏజెన్సీకి కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలో చదువులు, వసతులు, సమస్యలు తదితర అంశాలను కలెక్టర్ తన పర్యటనలో నిశితంగా పరిశీలించారు. విద్యార్థినిలకు అందించే భోజన వసతులు నాణ్యమైన పరిశుభ్రత పాటించాలని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందికి కలెక్టర్ హెచ్చరించారు. వంట శాలను సందర్శించి విద్యార్థుల కొరకు వండిన ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. స్టోర్ రూమ్ ను సందర్శించి నిల్వ చేసిన సరుకులను పరిశీలిస్తూ నాణ్యమైన సామగ్రిని తెప్పించుకోవాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలను పరీక్షించి కలెక్టర్ సూచనలు సలహాలను అందజేశారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థినులను గమనిస్తూ ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిల ఆరోగ్యం వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదులో విద్యార్థులతో మాట్లాడారు. మెనూ బోర్డ్ ను పరిశీలిస్తూ భోజనం ఎలావుంది? మెనూ ప్రకారంగా పెడుతున్నారా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరు పాఠశాలలో ధైర్యంగా ఉండాలని, 100 శాతం హాజరు నమోదు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యాపరంగా ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగ పరచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చదువులో చక్కటి తెలివితేటలు,ఏదైనా సాధించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నారని వారి సామర్థ్యాలకు పదును పెట్టి ఉత్తమ విద్యా బోధన అందించినట్లయితే భావి భారత పౌరులుగా సమాజం గర్వించే విధంగా ముందుకు పోతారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థినీలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## మా గ్రామానికి మూడు నెలల నుండి సరిగా నీళ్లు రావడం లేదు

అవసరాలకు కూడా నీళ్లు లేవు

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామ ప్రజలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 06:** మా గ్రామానికి మూడు నెలల నుండి సరిగా నీళ్లు రావడం లేదు అని ఆందోళన చేస్తున్న గ్రామ ప్రజలు జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో మూడు నెలలుగా తాగునీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తూన్నారు. నీళ్ల నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస అవసరాలకు కూడా నీరు దొరకడం లేదని, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయం దగ్గర త్వరలో ఆందోళన చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

## అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

-వేగంగా సాగుతున్న అభివృద్ధి పనులు

-నిర్మాణ పనులలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

-అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 06 ప్రజా జ్యోతి** కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి కొనసాగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్,ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని,పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తిచేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు కొనసాగించాలని,అభివృద్ధి పనుల ద్వారా గ్రామ రూపురేఖలు మారాలన్నదే లక్ష్యంగా ముందుకు సాగాలని అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి తేడా ఉండకూడదన్నారు. గ్రామాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రోడ్లు, నీటిపారుదల, విద్యుత్, ఆరోగ్యం,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సోలార్ విద్యుదీకరణ, మిషన్ భగీరథ వంటి రంగాల్లో పనుల వారిగా పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ.ఈ దేశ నాయక్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 06 (ప్రజా జ్యోతి)** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా ఆచారాలు,సంస్కృతి ప్రతిబింబించేలా ఆచారాలు,సంప్రదాయాలు,జీవన విధానాన్ని ప్రతిబింబించేలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో ఇంచార్జ్ పిఒ ఐటీడీఏ రోహిత్ గోపిడి, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, అధికారులు, చెంచు నాయకులతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాన్ని నిర్వహించాలని,, గిరిజన ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించే ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి మందితో జరిగే ఈ సభకు ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు హాజరుకానున్నారని ఆదివాసీ దినోత్సవంలో ఆదివాసి ప్రజల భాగస్వామ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయా సంఘాలకు సూచించారు. ఆదివాసి ఉద్యోగులను,విశ్రాంత ఉద్యోగులను



సన్మానించనున్నారని,ఆదివాసీ సంఘాలు సమన్వయంతో ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజన ఆదివాసి చెంచుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, జిల్లా యంత్రాంగంతో చెంచు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఆదివాసి గిరిజన చెంచు సంఘాల నాయకులు గురువయ్య, శ్రీనివాసులు, పెద్దిరాజు, నాగరాజు,పద్మ, రాములు, వెంకటస్వామి, లింగస్వామి, హనుమయ్య, మల్లేష్ లు పాల్గొన్నారు.

# వృత్తి విద్యా కళాశాల భవన మరమ్మతులకు నిధులు మంజూరు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని వృత్తి విద్యా కళాశాఖ భవన మరమ్మతులకు రూ. 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇందులో కలెక్టరేట్ నుండి రూ. 10 లక్షలు మరో పది లక్షలు ఇంటర్మీడియట్ బోర్డు నుండి మంజూరు అయ్యాయి. మరమ్మతు పనులు దగ్గరుండి పకడ్బందీగా చేయించుకోవాలని, విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ పట్టణంలోని వృత్తి విద్యా కళాశాలను సందర్శించారు. తరగతి గదులు పరిసరాలు పరిశీలించిన కలెక్టర్ కళాశాలకు అవసరమైన మరమ్మతులు దగ్గరుండి చేయించుకోవాలని ప్రిన్సిపాల్ ను సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడం తో పాటు పరిసరాలకు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల నమోదును అడిగి తెలుసున్నారు.



మొదటి సంవత్సరం 544 విద్యార్థులు ఉండగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 350 మంది చదువుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి, లెక్చరర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి

- కృత్రిమ కొరతలు సృష్టిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీలోని కిసాన్ మిత్ర ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను, షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. యూరియా నిలువలు, డి. ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. ప్రతి ఎరువుల దుకాణం షాపు ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరతలు సృష్టిస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎరువుల దుకాణాలను మండల



వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు. అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు.

# నేటి నుండి బిజెపి గడప గడప ప్రచార కార్యక్రమం ప్రారంభ



**నర్వ జులై 6 ( ప్రజా జ్యోతి )** నేడు నర్వ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నేటి నుండి నాగిరెడ్డి పల్లె గ్రామం నుండి భారతీయ జనతా పార్టీ చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ గడప గడప బీజేపీ కార్యక్రమంలో భాగంగా నారాయణ పేట జిల్లా నర్వ మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం బూత్ నెంబర్ 250 లో బీజేపీ నర్వ మండల అధ్యక్షులు అజిత్ సింహ రెడ్డి గారి ఆధ్వర్యం లో ప్రారంభించారు అన్న ఈ కార్యక్రమానికి, బిజెపి పార్టీ ముఖ్య అతిథిలు గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు మరియు నారాయణ పేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూర్ భాస్కర్ గారు విచ్చేయుచున్నారు.కావున భారతీయ జనతా పార్టీ నర్వ మండల జిల్లా పదా నదికారులు, ముఖ్య నాయకులు మండల పదాదికారులు నాయకులు బూత్ అధ్యక్షులు,బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు

# నర్వ ఉన్నత పాఠశాలలో ఔషధ మొక్కల పెంపకం.

విద్యార్థులకు అవగాహన పరచడం కోసం



**నర్వ. జులై 5( ప్రజా జ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై ఉపాధ్యాయులు, గ్రీన్ కోర్ విద్యార్థులకు బుధవారం అవగాహనను పెంచటం కోసం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ వారి సహకారంతో నర్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి. మధుసూదన్ చేతుల మీదుగా ఔషధ (ఆయుర్వేద) మొక్కలు నాటడం జరిగింది. సరస్వతి, లెమన్ గ్రాస్,తులసి, నల్లేరు, ఇన్సులిన్, శంకుపుష్ప, అశ్వగంధ, రణపాల, నేలవేము, అడ్డ సారం, పొడపత్రి మొదలైన ఇరవై ఐదు రకాల ఔషధ మొక్కలు నాటడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నెలకొల్పిన కిచెన్ గార్డెన్ లోనే వాటిని నాటి సంరక్షణ బాధ్యతలను ఎర్త్ లీడర్లు గా పిలువబడే పాఠశాల విద్యార్థులకు అప్పగించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మధుసూదన్ గారు,ప్రతినిధి రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు మన్యం, మల్లేష్, రాజు, ప్రకాష్, శ్రీశైలం, శ్రీనివాసులు,మురళి ప్రసాద్, విజయలక్ష్మి, స్నేహ, అబ్దుల్ సలీం, విజయకుమార్, సురేష్, స్వరూప మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేసిన గ్రామపంచాయతీ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిన్నంబావి మండలం,(ప్రజా జ్యోతి) ఆగస్టు 6 బుధవారం** చిన్నంబావి మండలం, పెద్దమారూర్,గ్రామంలో ఈరోజు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు లబ్ధిదారులు ఆన%శీ%దం వ్యక్తం చేస్తూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నా పేదవారి సొంతింటి కల నెరవేరిన వేళ ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బగ్గారి నర్సింహారెడ్డి హనుమంతరావు చుక్కారావు వాల్మీకి కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు పసుల రాజ్ కుమార్, కల్వకోల్, ఉషనయ్య విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి గ్రామానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయలేక పోయిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,



బీ. శ్రీనివాసులు బగ్గారి నర్సింహారెడ్డి,హనుమంతరావు, ఎస్ శ్రీనివాసులు, చుక్కారావు,వాల్మీకి కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు పసుల రాజ్ కుమార్, కల్వకోల్ ఉషనయ్య మాజీ వార్డ్ నెంబర్ గడ్డం నరహరి నరేష్ యాదవ్ కిషోర్ నాయుడు లోకేష్ యాదవ్ వెంకటరాముడు ఇందిరమ్మ లబ్ధిదారులు గడ్డం సువర్ణ, గడ్డం మాధవి, గడ్డం పద్మ, దాసరి పావని, దాసరి వరలక్ష్మి, దార సాయి గీత, అన్నలదాసి పార్వతి, అన్నలదాసి జగదంబ, జె. పద్మ, టి రాజేశ్వరి ఎండి హుస్సేన్ బీ, జె గాయత్రి, సత్తూర్ భవిత, ఎండి గౌస్ బి, కే. కళావతమ్మ, సాకలి సుజాత, చాకలి వెంకటమ్మ, మూగి అరుణ, కుమ్మరి ఈశ్వరమ్మ, ఎరుకలి జ్యోతి, మిట్ట కడుపు లక్ష్మీకె. పెద్ద బుడ్డన్న, తగరం కురువమ్మ లొంక మల్లమ్మ, బత్తుల భాస్కర్, మేకల భాగ్యమ్మ, పోగుల మనిషా, ఎల్ల పోగుల నాగమణి, తదితరులు పాల్గొన్నారు

## కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు,

**్కొప్పునూర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులను ఉద్దేశించి ఆరోగ్య పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తున్న మెడికల్ ఆఫీసర్,భాగ్యశ్రీ,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి**

**చిన్నంబావి మండలం, (ప్రజా జ్యోతి) ఆగస్టు 6 బుధవారం** చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీమతి భాగ్యశ్రీ మాట్లాడుతూ–విద్యార్థులందరు ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతిరోజూ నీళ్లు ఎక్కువగా తాగాలన్నారు. అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – మన ఆరోగ్యం బాగుండాలంటే ప్రతి ఒక్కరు పుష్టికరమైన ఆహారం తినడ తో పాటు,పరిసరాలలో కూడా నీళ్లు నిలువకుండ చూసుకోవాలన్నారు. ఈ విధంగా చేయడం వలన దోమలు,ఈగలకు దూరంగా ఉండడమే కాకుండా,మలేరియా,డెంగీ వంటి వ్యాధులు మన దరి చేరవాన్నారు. మన చేతి, కాళ్ళ గోర్లు పెరగకుండా ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలన్నారు. ప్రతిరోజూ ఉదయం, రాత్రికి బ్రష్ తో నోటి



పళ్ళు శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రతి రోజూ విధిగా స్నానం చేసి, ఉతికిన బట్టలు ధరించాలన్నారు. సమయానికి భోజనం చేసి, నిర్ణిత వేళలో నిద్ర పోవాలని సూచించారు .అన్నిటికన్నా వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు మెడికల్ ఆఫీసర్ భాగ్యశ్రీ,,హెల్త్ అసిస్టెంట్ జయమ్మ,ఆశా కార్యకర్తలు ఈశ్వరమ్మ,యశోదమ్మ,సీత,రాజేశ్వరి పాల్గొన్నారు.


## ?ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

?అడ్డాకుల. ఆగస్టు 06 (ప్రజా జ్యోతి) తెలంగాణ సిద్ధాంతకర్త , ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతిని అడ్డాకుల మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిన్నెర దానియేలు, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు టి. కృష్ణయ్య యాదవ్, మేస్త్రి దానియేలు, పురేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, యువ నాయకులు టి.వెంకటేష్ యాదవ్ , మునుగల చంద్రకాంత్, సి. వెంకట్ రెడ్డి, రాములు, కుర్మన్న, దేవదానం,



చెన్నయ్య, మునుగల దావీదు, హుస్సేన్, ఉత్తన్న, సులమాన్, బీమన్న, కొండన్న కార్యకర్తలు పాల్గొన్నారు.


## రోడ్డు వేశారు క్యూరింగ్ వదిలేశారు



నాగర్ కర్నూల్ (టౌన్): ఆగస్ట్ 06ప్రజా జ్యోతి జిల్లా కేంద్రంలోని రామకృష్ణ థియేటర్ ప్రాంతంలో గత నాలుగు రోజుల క్రితం సిసి రోడ్డు వేశారని అయితే నీళ్లు పట్టడం మాత్రం విస్మరించారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కోట్లాది రూపాయలను సిసి రోడ్ల కోసం మంజూరు చేయించారు కానీ స్థానికంగా మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ లోపంతో కొన్నిచోట్ల వేసిన సి సి రోడ్లపై నీటి క్యూరింగ్ చేయని కారణంగా లక్షలాది రూపాయలతో వేసిన సీసీ రోడ్లు దెబ్బతింటాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి సిసి రోడ్ల పనులను పర్యవేక్షించి సీసీ రోడ్లకు క్యూరింగ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా.....

**రోడ్డు వేశారు క్యూరింగ్ మరిచారు...!**



జిల్లా కేంద్రంలోని రామకృష్ణ థియేటర్ ప్రాంతంలో గత నాలుగు రోజుల క్రితం సిసి రోడ్డు వేశారు. అయితే నీళ్లు పట్టడం మాత్రం విస్మరించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోట్లాది రూపాయలను సిసి రోడ్ల కోసం మంజూరు చేయించారు. కానీ స్థానికంగా మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ లోపంతో కొన్నిచోట్ల వేసిన సీసీ రోడ్లలో నీటి క్యూరింగ్ ను చేపట్టడం లేదు. దీనివల్ల లక్షల రూపాయలతో వేసిన సీసీ రోడ్లు దెబ్బతింటాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి సిసి రోడ్ల పనులను పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి

**-ఏ.బి.వి.పి నాయకులు బంగారు బాబు**



**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 06 ప్రజా జ్యోతి** విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని,నీటి కొరత సమస్యపైను పరిష్కరించాలి ఏ.బీ.వీ.పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంగన మోని బంగారు బాబు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో పాటు కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు విద్యార్థుల సమస్యలు తెలుసుకుని మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం సరిగా ఉన్నప్పటికీ త్రాగునీరు సదుపాయం సరిగ్గా లేదని మండల విద్యాశాఖ అధికారి రావాలని సమస్యలను పరిష్కరించాలన్నారు. భాస్కర్ రెడ్డి పాఠశాలకు చేరుకొని త్వరలో విద్యార్థులకు నీటి సమస్య లేకుండా నీటిని ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని,విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లా ఖేలో భారత్ కన్వీనర్ రమేష్, కళాశాల ప్రెసిడెంట్ శివ, రమేష్, ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి

-తెలంగాణ సాధనకు అంకితమైన మహానుభావుడు

-ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ( టౌన్ ) ఆగష్టు 06 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్బంగా కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధననే శ్వాసగా,ఆశయంగా భావించి జీవితాంతం నిరంతరంగా పోరాడిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ భావజాల వ్యాప్తికోసం తన జీవితాన్ని అర్పించి తెలంగాణ జన హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన అనే భావన ప్రజల మనసులలో నిలిచిపోయేలా చేయడంలో ఆయన పాత్ర అమోఘమని మేధావులు,విద్యావంతులు, యువత,ప్రజలతో అనేక సభలు సమావేశాలు నిర్వహిస్తూ ఉద్యమ జ్వాలను ప్రగతి పథంలో నిలిపారని,ఆయన చూపించిన దిశా,నిబద్ధత, ఆత్మీయత మలి ఉద్యమానికి ప్రేరణగా నిలిచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బలమైన మౌలిక శిల్పిగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్,వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ, అప్సర్,అధికారుల సంఘాల నారాకులు,ప్రజా ఆశయసాధనకు కృషి చేయాలి -తెలంగాణ సాధనకు అంకితమైన మహానుభావుడు -ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి నాగర్ కర్నూల్ : ( టౌన్ ) ఆగష్టు 06 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా వెనుకబడిన



తరగతుల సంక్షేమ శాఖ ??ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్బంగా కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధననే శ్వాసగా,ఆశయంగా భావించి జీవితాంతం నిరంతరంగా పోరాడిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ భావజాల వ్యాప్తికోసం తన జీవితాన్ని అర్పించి తెలంగాణ జన హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన అనే భావన ప్రజల మనసులలో నిలిచిపోయేలా చేయడంలో ఆయన పాత్ర అమోఘమని మేధావులు,విద్యావంతులు, యువత,ప్రజలతో అనేక సభలు సమావేశాలు నిర్వహిస్తూ ఉద్యమ జ్వాలను ప్రగతి పథంలో నిలిపారని,ఆయన చూపించిన దిశా,నిబద్ధత, ఆత్మీయత మలి ఉద్యమానికి ప్రేరణగా నిలిచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బలమైన మౌలిక శిల్పిగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్,వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ, అప్సర్అధికారులు,సంఘాల నారాకులు నాయకులు,ప్రజా ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ల

# జయశంకర్ ఆశయాలు కొనసాగిద్దాం

**: హరిశ్చంద్**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మఖ్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసి దశానిర్దేశాన్ని చూపిన మేధావి అని అలాంటి మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిశ్చంద్ర




,తిరుపతి, నర్సోజి, జహంగీర్, లింగప్ప, బాలరాజ్, లక్ష్మి కాంత్ రెడ్డి, రమేష్, మహేష్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా... అస్తవ్యస్తంగా మురహరిదొడ్డి రోడ్డు

**(ప్రజా జ్యోతి)/6/ఆగస్టు** కృష్ణ మండలంలోని టైరోడ్డు నుండి మురహరి దొడ్డి ముడుమల్ గ్రామాలకు వెళ్లే బీటీరోడ్లు పూర్తిగా గుంతల మాయంగా మారింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పాడై ఎన్నో సంవత్సరాలు గడుస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాల బారిన



పడుతున్నారు. ఈ రోడ్డుపై ప్రజలు ప్రయాణం చేయాలంటేనే జంకుతున్నారు. కేవలం 5 మీటర్ల దూరమే ఉన్నప్పటికీ అష్ట కష్టాలు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు. ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన బిట్టి రోడ్డు వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మురహరి దొడ్డి

## ?బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**? అడ్డాకుల. ఆగస్టు 06( ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన కనిమీట ఆశమ్మ మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ మృతికి సంతాపం తెలుపుతూ స్థానిక పెద్దల ద్వార బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెరడికొమ్ము మల్లేష్, భజర్ నాగరాజు, జంగం సుధాకర్, రవి, శ్రీను, బుర్రయ్య, పాల్గొన్నారు,

## కోటకొండలో మెగా వైద్య శిబిరం



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 6 ఆగస్టు ( ప్రజా జ్యోతి)** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారుల ఆధ్వర్యంలో కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో టీబి మలేరియా లాంటి వ్యాధులకు ఇక్కడికే ఎక్సరే మిషన్ తీసుకురావడం జరిగిందని ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు టీబి జిల్లా సూపర్వైజర్ శ్రీధర్. ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని. ఎలాంటి వ్యాధులకైన ప్రభుత్వం ఆస్పత్రుల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని ప్రజలు దీన్ని ఇలాంటి మెగా హెల్త్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో. డాక్టర్ శృతి. డాక్టర్ ప్రతిభ భారతి .సూపర్వైజర్ సరస్వతి ఎస్ టి ఎస్ ప్రసాద్. ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్. ఏఎన్ఎం అనురాధ.కృష్ణ నర్సింలు బాల్రాజ్. ఆశ వర్కర్లు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రులు,



**ఎమ్మెల్యేలు అడ్డాకుల, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి )** అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి కూతురు శ్రీయ రెడ్డి, రాఘవేందర్ రెడ్డిల వివాహం బుధవారం హైదరాబాద్ లోని నియో కన్వెన్షన్ హాల్ లో జరిగింది. మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ,మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు మీద కేసీఆర్ మాట్లాడాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలి**

**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలి**



**జడ్చర్ల నియోజకవర్గం, ఆగస్టు 06, ప్రజా జ్యోతి :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కమిషన్ రిపోర్ట్ పై బయట చర్చలు కాదు అసెంబ్లీలో చర్చలు జరగాలని దోషులను శిక్షించాలని అసెంబ్లీలో జరిగే కమిషన్ రిపోర్ట్ చర్చల్లో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పాల్గొని వాస్తవాలను తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభల్లో చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ. కాళేశ్వరం పై గోష్ కమిషన్ రిపోర్ట్ పై మంత్రివర్గం సమావేశమై చర్చించి ఈ అంశంపై అసెంబ్లీలో చర్చించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీలో కాళేశ్వరం తీర్మానం చర్చల్లో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ తప్పనిసరిగా పాల్గొని జరిగిన విషయాన్ని వాస్తవాలను ప్రజలకు తెలపాలని అన్న మంత్రివర్గం ఆమోదం లేకుండా కాళేశ్వరం నిర్మాణం జరిగిందని కాళేశ్వరం కాదు కూలేశ్వరం అయిందా అని, కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అని బయట రకరకాల చర్చలు జరుగుతున్నాయని బయట చర్చలు కాదు, అసెంబ్లీన చర్చలు చేస్తే ప్రజలు ఎవరు ఏంటి అనేది గుర్తిస్తారని అన్నారు. కాళేశ్వరం మొమ్మాటికి ఎత్తిపోతల పథకమే కానీ ఎక్కడ కట్టాలి ఎలా కట్టాలి నాణ్యత ప్రమాణాలు లేకుండా కట్టారని బ్యాంకుల్లో 60,70 వేల కోట్లు అప్పు చేశారని ఇప్పటికే ఈ ప్రాజెక్టు పై 94 వేల కోట్ల ఖర్చు చేశారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని అసెంబ్లీలో చర్చ జరగాలని దోషులకు శిక్ష పడాలని ఆయన డిమాండ్ చేశారు. పాలమూరు– రంగారెడ్డి చాలా నత్త నడకన జరుగుతుందని బ్యాక్ వాటర్ తో ఇబ్బంది అవుతుందని అప్పుడే సీపీఐ చెప్పిందని నికర జలాలను తీసుకుంటూ శ్రీశైలం బ్యాక్ వాటర్ ను వాడుకుంటూ కృష్ణ జిల్లాలను వాడుకోవాలని అప్పుడే చెప్పామని ఇప్పటికీ కొత్త ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పరిశీలించాలని, ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పాలమూరు జిల్లాను కరువు నివారణ చేసి సశ్యశ్యామలం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరగా చేపట్టాలని, బీసీలకు 42% రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో చేస్తున్నదని, ధర్నాకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై నానకుండా త్వరగా ఆమోదం తెలపాలని కోరారు. సినీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సినీ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తున్నామని మొండిగా వ్యవహరిస్తున్న నిర్మాతల మండలి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సినీ కార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహ, జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, మాజీ జిల్లా కార్యదర్శి పరమేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సురేష్, రాము, అల్వాల్ రెడ్డి, గోవర్ధన్ , కృష్ణ యాదవ్, భార్గవి, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఫయాజ్, జడ్చర్ల సభ్యులు రాజు దేవానంద్, కలీం, పద్మావతి, గోపాల్ నాయక్, ఆంజనేయులు, అమర జ్యోతి, శ్రీనివాసులు, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నగరంలోని మదీనా కాంప్లెక్స్ లో గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ రెవిన్యూ, అశ్విని తానాజీ వాకాడే స్థానిక సంస్థలు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నలకదొడ్డి. దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది

**కర్నూలు :** నలకదొడ్డి దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఆగస్టు 14 వరకు ఇవ్వడం జరిగింది రైతు సోదరులు పంటల బీమా ఇన్సూరెన్స్ చేసుకోవాల్సింది గా తెలియజేయడమైనది అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సాగుచేసిన పంటలను ప్రతి రైతు తప్పనిసరి పంట నమోదు చేసుకోవాలి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉన్నది కావున అందరూ రైతులు కావలసినవారు ఉపయోగించవలసిందిగా కోరడమైనది అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు పత్తి కంది ఆముదం వేరుశనగ జొన్న సజ్జ రాగి కుర్ర ఉల్లి టమాట మొదలగు పంటలను సాగు చేయడం జరిగినది పత్తి పంట పొలాల లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పత్తి పంటలో గులాబీ రంగు పురుగు మరియు పచ్చ దోమ తెల్ల దోమ మొదలగు రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నందున రైతులు ఎకరానికి పసుపు నీలిరంగు బట్టలను అజయ్ 20 నుంచి 30 అమర్చుకోవాలి దీనివలన పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చును లేదా పత్తి పంటలో ఎకరంనకు 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలను అమర్చుకోవాలిపత్తి పంటలో పచ్చ దోమ రెక్కలతో పిల్ల దోమ రెక్కలు లేకుండా ఆకుపచ్చ రంగులో ఉంటాయి పెద్ద దోమ ముందు రెక్కలు నల్లటి మచ్చగా ఉంటుంది పెద్ద దోమలు అడ్డంగా నడుస్తూ ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పిలుస్తూ ఉంటున్నాయి ఇవి ఆశించిన మొక్కల ఆకులు చివర పసుపు పచ్చగా మారి క్రమేపి ఎర్రగబడి చివరకు ఆకులు ముడుచుకుపోతాయని చెప్పడం జరిగింది పచ్చ దోమ ఎక్కువైతే పైరులు పెరుగుదల క్షీణించి మొక్కలు రాక దిగుబడి తగ్గుతుంది దీని నివారణకి ఆస్పెట్ 1.5 గ్రాములు లేదా ఇమిడా క్లోరేడ్ 0.3 గ్రాములు లేదా టయామితాక్సిన్ 0.3 గ్రాములు లేదా ఫ్లోనికామైడ్ 0.3 గ్రాములు లేదా పెన్యంతురాన్ 1.25 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి.

## రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్తున్నారా లేక ప్రభుత్వం తరపున ఇస్తున్నారా?

**రంగారెడ్డి :** దమ్ము ధైర్యం ఉంటే ప్రోటోకాల్ పాటిస్తూ కార్యక్రమాలు చేయాలని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ ఉల్లంఘించిన విషయంలో మంత్రి శ్రీధర్ బాబుపై సబితా ఇంద్రారెడ్డి సీరియస్ అయ్యారు. కేవలం స్థానిక సంస్థలు వస్తున్నాయని వాళ్లిచ్చే 1700 రేషన్ కార్డులకు ఇంత డబ్బా కొట్టుకుంటున్నారు. ప్రజాపాలన అంటే పోలీసులను పెట్టుకొని కార్యక్రమాలు చేయడమా అని ప్రశ్నించారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రో జయశంకర్ జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని బుధ వారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఆవశ్యకతను రాష్ట్ర ప్రజలతోపాటు దేశవ్యాప్తంగా మరియు విదేశాలలో కూడా తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహానీయులు, నీళ్లు నిధులు నియామకాల విషయాల్లో తెలంగాణ తీవ్ర నష్టానికి గురి అవుతుందని ఎలుగెత్తి చాటిన సుదీర్ఘ పోరాట యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ వారి ఆశయాలను వారి త్యాగాలను నెమరు వేసుకుంటూ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుగళ్ళ సాయిబాబా, జిల్లా ప్రచార కార్యదర్శి బెనహర్, రాష్ట్ర మైనార్టీ రాష్ట్ర నాయకులు షాహీం, పీర్ మహమూద్ సాధిక్, అలీం, టౌన్ వైస్ ప్రెసిడెంట్ తహర్, అఫ్సర్, ఎద్రీస్, ఆశ్ము పాల్గొన్నారు

## పందులు దొంగతనం చేశాడని వ్యక్తి హత్య

**ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మరో నలుగురు వ్యక్తులు**



**కల్వకుర్తి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** పందులు దొంగతనం చేశాడని నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రం సమీపంలో బుధవారం రాత్రి అతి కిరాతకంగా ఓ వ్యక్తి హత్య జరిగింది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కల్వకుర్తి పట్టణానికి చెందిన బెల్లంకొండ రాములు(40) అనే వ్యక్తిని కొందరు యువకులు వేట కొడవళ్ళు,కత్తులతో దాడి చేసి హతమార్చినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. విషయం తెలుసుకున్న వెల్దండ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా ఘటనలో తీవ్రంగా గాయపడిన వారిని కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా బెల్లంకొండ రాములు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.పందులను దొంగలించాడన్న అనుమానంతో బెల్లంకొండ రాములుతో పాటు మరో నలుగురిపై దాడి చేయగా బెల్లంకొండ రాములు మృతి చెందాడు.ఈ ఘటనలో మరో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు..పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించి మునుపాటి వెంకటమ్మతో పాటు మరో నలుగురు అనుమానితులుగా పోలీసుల ప్రాథమిక అంచనా ఇదిలా ఉండగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద హతుడి కుటుంబ సభ్యులు బంధువులతో పాటు గాయపడిన వారి కుటుంబసభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆందోళనకు దిగారు. హత్య ఘటన నేపథ్యంలో పోలీసులు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.